క్లుప్తంగా

ప్రయాణికుడికి పర్సు అందజేత



ప్రయాణికుడికి పర్సును అందజేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

మదనపల్లె సిటీ: మదనపల్లె వన డిపో తిరుపతి–బళ్లారి సర్వీసులో ఓ ప్రయాణికుడు పోగొట్టుకున్న పర్సును ఆదివారం ఆర్టీసీ సిబ్బంది అందజేశారు. తిరుపతికి చెందిన ప్రయాణికుడు ఆనంద్ పర్సు పొరపాటున సీటులో పడిపోయింది. ఇది గమనించిన డ్రైవర్లు మస్తాన్, విసిఎస్ నాయక్‌లు ఆన్ డ్యూటీ కంట్రోలర్ గోపాల్, కానిస్టేబుల్ రాజు తెలియజేశారు. విచారించి ప్రయాణికుడు ఆనంద్‌కు పర్సును అందజేశారు. సిబ్బందిని డీఎం మూరే వెంకటరమణారెడ్డి అభినందించారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి



రక్తదానంపై అవగాహన కల్పిస్తున్న సినీ హీరో లక్ష్మణ్

మదనపల్లె సిటీ: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సీతారాం సిత్రాలు సినిమా హీరో లక్ష్మణ్ అన్నారు. ఆదివారం స్థానిక ఇందిరానగర్‌లోని హెల్పింగ్‌మైండ్స్ సంస్థ కార్యాలయంలో రక్తదానంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమన్నారు. ఎటువంటి అపోహలు లేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. గూగుల్ ప్లేస్టోర్‌లో దేశ వ్యాప్తంగా రక్తదాతలుగా నమోదు అవ్వడానికి హెల్పింగ్‌మైండ్స్ సొసైటీ యాప్ రక్తదాతలుగా నమోదు కావాలని కోరారు. సంస్థ వ్యవస్థాపకులు అబూబకర్‌సిద్ధిక్ మాట్లాడుతూ వెండితెరపై త్వరలో కనిపించపోతున్న సీతారాం సిత్రాలు యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. సందేశాత్మక చిత్రాలు తీసి యువత మార్పులు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. ఽ సినిమా డైరెక్టర్ నాగ శశిధర్‌రెడ్డి, విశ్వతేజ, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు హరిక్రిష్ణ, దినేష్, ఖాజా, అన్వర్, ఉదయ్, కిరణ్ పాల్గొన్నారు.

కురబలకోట.. అభివృద్ధికి పెట్టనికోట

- చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలు
- రూ.2 వేల కోట్లకుపైగా వ్యయంతో అభివృద్ధి, సంక్షేమం
- కుగ్రామాలకే కాదు కొండ గట్లల్లోను తారు రోడ్లు
- పట్టణాలను తలపింపజేసే హైవే రోడ్లు
- దేశంలోనే రెండో చింతపండు యూనిట్
- కరువు రైతుల వరప్రసాదిని ముదివేడు రిజర్వాయర్



ముదివేడు రిజర్వాయర్ కట్ట నిర్మాణం

కురబలకోట : కురబలకోట మండలం విద్యా, వ్యాపార, ఆధ్యాత్మికతతో పాటు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తిచే స్థాపించబడిన రిషివ్యాలీ స్కూల్, దేశ విదేశాల్లో ఆదరణ పొందిన టెర్రకోట కళకు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చింతపండు వ్యాపారానికి కేరాఫ్‌గా ఉంది. ప్రతి శనివారం అంగళ్లలో జరిగే గొర్రెల సంత రాయలసీమకే తలమానికం. దేశానికి గర్వకారణమైన చింతపండు ప్రాసెసింగ్ యూనిట్ ఇక్కడ ఉంది. కరువు రైతుల వరప్రసాదిని ముదివేడు రిజర్వాయర్ ఈ ప్రాంతంలో నిర్మాణదశలో ఉంది. అన్నమయ్య జిల్లాలోనే కురబలకోట మండలం ప్రత్యేకమైనది. విద్యాలయాలకు నెలవు. ఇక్కడున్నన్ని కళాశాలలు జిల్లాలో మరెక్కడా లేవు. ఇలాంటి మండలం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ రంగాల్లో అభివృద్ధి శరవేగంగా సాగుతోంది.

రోడ్డు లేని ఊరు లేదు

కురబలకోట మండలంలో 11 సచివాలయాలు ఉన్నాయి. ఈ ఐదేళ్లలో పంచాయతీ రాజ్, నాబార్డు, ఆర్ అండ్‌బీ శాఖల ద్వారా రూ. 90.93 కోట్లతో 278 సీసీ రోడ్లు, తారు రోడ్లు మంజూరయ్యాయి. వీటిలో 148 పర్తి కాగా130 రోడ్లు వివిధ దశల్లో ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ గ్రామాలకు రోడ్డు సౌకర్యం సమకూరింది. అసలు రోడ్డు లేని ఊరు లేదు. ఇదొక గర్వకారణం. ఒక్కో ఊరికి వివిధ మార్గాలను కలుపుతూ రెండు మూడు రోడ్లు కూడా వేశారు. తెట్టు, చింతమాకులపల్లె,కనసానివారిపల్లె, పిచ్చలవాండ్లపల్లె గ్రామాల్లో దశాబ్దాలుగా తారు రోడ్లు లేని ఊర్లను రోడ్లు వేశారు. దీని వల్ల ఆయా గ్రామాల వారికి దూరాభారం తగ్గింది. సీసీ రోడ్లు కూడా ప్రతి సచివాలయ గ్రామాల్లోను వేశారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయి. గ్రామాలకు రహదారులు ఏర్పడిన తరువాత రవాణా సౌకర్యం మరింత అందుబాటులోకి వచ్చింది. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు లబ్ధి రూ.268 కోట్లు

మండలంలోని 11 సచివాలయాల పరిధిలో ఐదేళ్లలో నవరత్నాలు (డీబీటీ)తో పాటు గోరుముద్ద, ఇంటి పట్టాలు, రేషన్ కార్డులు, విద్యా కానుక తదితర (నాన్ డీబీటీ)వాటితో కలిపి రూ. 268 కోట్లు మేర లబ్ధి చేకూరింది. పథకాల ద్వారా ఇంత లబ్ధి పొందడం గతంలో ఎన్నడూ జరగలేదు. ఇదొక చరిత్రగా చెప్పకతప్పదు.

రూ.759 కోట్లతో ముదివేడు రిజర్వాయర్

రూ. 759 కోట్లతో 2.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో రెండేళ్ల కిందట మండలంలో ప్రారంభమైన ముదివేడు రిజర్వాయర్ పనులు సగానికి పైగా పూర్తయ్యాయి. సాగు–తాగునీటి సమస్య పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో చేపడుతున్న ఈ రిజర్వాయర్ పనులను టీడీపీ ప్రోద్బలంతో అడ్డుకున్నారు. ఇది పూర్తయితే పరిసర ప్రాంత కరువు కాటకాలు పారిపోతాయి. 20 వేల పాత ఆయకట్టు మరో 15 వేల కొత్త ఆయకట్టుకు సాగునీళ్లు ఇవ్వాలన్నది లక్ష్యం. తంబళ్లపల్లెతో పాటు పీలేరు, మదనపల్లెకు తాగునీరు ఇవ్వాలని కూడా ఉద్దేశించారు.

టమాటా రైతుల కల సాకారం

కురబలకోట మండలం టమాటా సాగుకు పెట్టింది పేరు. మదనపల్లె, గుర్రం కొండ మార్కెట్లకు వెళుతున్నారు. దీని వల్ల దూరాభారంతో పాటు వ్యయప్రయాసలు ఎదురవుతున్నాయి. అంగళ్లలో టమాటా మార్కెట్ ఉన్నా పూర్తి స్థాయి సౌకర్యాలు లేవు. దీంతో మార్కెట్ కమిటీ ఏర్పాటైతే బాగుంటుందన్న రైతుల ఆశలను ప్రభుత్వం తీర్చింది. రెండేళ్ల క్రితం అంగళ్లు మార్కెట్ కమిటీ పేరుతో మంజూరైంది. మార్కెట్ కమిటీకి స్థల సేకరణ కూడా గావించారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. అంగళ్లు కేంద్రంగా కమిటీ పని చేస్తోంది.

విద్య, వైద్యానికి పెద్ద పీట

రూ. 14.5 కోట్లతో మండలంలో 33 స్కూళ్లను నాడు నేడు కింద అభివృద్ధి చేశారు. కొత్త రూపును సంతరించుకున్నాయి. కురబలకోటలో ఏళ్లుగా ఒక్క ప్రభుత్వ ఆసుపత్రి మాత్రమే ఉంది.కడప క్రాస్‌లో కూడా అదనంగా మరో కొత్త పీహెచ్‌సీని ప్రభుత్వం మంజూరు చేసింది. అంతేగాకుండా కురబలకోట ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో హెల్త్ బ్లాక్ భవనాన్ని రూ. 32 లక్షలతో నిర్మిస్తున్నారు. ఇది పూర్తయితే కరోనాపాటు వివిధ సంక్లిష్ట రక్త పరీక్షలు కూడా ఇక్కడే నిర్వహిస్తారు. కరోనా లాంటి రక్త పరీక్షలకు తిరుపతికి వెళ్లాల్సిన బాధతప్పుతుంది. అంగళ్లలోని టెర్రకోట కళాకారులకు కూడా డీఆర్‌డీఏ సహకారంతో రూ. 50 లక్షలతో అత్యాధునిక యంత్రాలు పంపిణీ చేశారు. వారికి శారీరక శ్రమ తగ్గడంతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ నాణ్యమైన బొమ్మలు, కుండలు తయారు చేసుకోగలరు. సచివాలయాల భవనాలు, ఆర్బీకేలు, హెల్త్ సెంటర్లు, పాల కేంద్రాలు మొత్తం 40 వాటికి రూ.11 కోట్లు మంజూరు కాగా 90 శాతం పూర్తయ్యాయి. వైద్య సేవలు ఇంటి తలుపు తడుతున్నాయి. గత టీడీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో వివిధ పనులు చేపట్టగా ఈ ప్రభుత్వంలో ఒక్క కురబలకోట మండలంలోనే ఐదేళ్లలో రూ.2 వేల కోట్లకు పైగా వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులు జరిగాయని కాలర్ ఎగరేసి చెప్పవచ్చు. పేదలకు విలువైన ప్రాంతాల్లో జగనన్న కాలనీలు ఇవ్వడంతో సొంతింటి కల నెరవేరడంతో సంతోషంగా ఉన్నారు. మండలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఒకసారి తలచుకుంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందు తర్వాత అని చెప్పుకోవాల్సిందే.

చింతపండు ప్రాసెసింగ్ యూనిట్



కురబలకోట చెన్నామర్రి మిట్ట వద్ద చింతపండు ప్రాసెసింగ్ యూనిట్

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి సహకారంతో కురబలకోట మండలంలో చిత్తూరు చింతపండు ప్రాసెసింగ్ పేరుతో యూనిట్ ఏర్పాటైంది. త్వరలో ఉత్పత్తి ప్రారంభం కానుంది. రూ. 8 కోట్లు మంజూరు కాగా రూ.4 కోట్లతో భవన నిర్మాణం, మిషనరీ ఏర్పాటు చేశారు. 1650 ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు ఉపాధి లభించనుంది. ఇది దేశంలోనే రెండో చింతపండు ప్రాసెసింగ్ యూనిట్‌గా గుర్తింపు పొందింది.

పట్టణాలను తలపింపజేసే రోడ్లు



అంగళ్లు మీదుగా పోరేవే రోడ్డు

ప్రధానంగా ములకలచెరువు నుంచి కురబలకోట, అంగళ్లు మీదుగా మదనపల్లె వరకు ఉన్న ఎంబీటీ రోడ్డును విస్తరించారు. రూ.342 కోట్ల అంచనా వ్యయంతో జరిగిన తారు రోడ్డు పనులు పూర్తికాగా ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మరో వైపు రాయచోటి–అంగళ్లు వరకు కూడా రోడ్డు విస్తరణ పనులు ఇదివరకే పూర్తయ్యాయి. ప్రధాన రోడ్ల విస్తరణతో నగరాల రోడ్లను తలపింపజేస్తున్నాయి. అంగళ్లలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడంలో భాగంగా బైపాస్ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇక్కడి రైతులు భూములిచ్చారు. రవాణా సౌకర్యాలతో పాటు వాహనదారులు రయ్ మని దూసుకెళుతున్నారు.



అంగళ్లులో మార్కెట్ కమిటీ కార్యాలయం



కురబలకోటలో హెల్త్ బ్లాక్ నిర్మాణం



కొండతూర్పు గ్రామాలకు తారు రోడ్డు



ఆకట్టుకుంటున్న తెట్టు గ్రామ సచివాలయం

సీఎం వైఎస్ జగన్‌తోనే సంక్షేమం కొనసాగింపు

- కురవంక ఎన్నికల ప్రచారంలో నిసార్‌అహ్మద్, డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి
- చీనికాయల గజమాలతో ఘనస్వాగతం పలికిన సర్పంచ్ చలపతి
- ఇంటింటికీ వైఎస్సార్ సీపీ నూతన మేనిఫెస్టో పంపిణీ

మదనపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు సాధ్యమని, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైన టీడీపీ అధినేత చంద్రబాబును నమ్మవద్దని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి అన్నారు. మండలంలోని కురవంక పంచాయతీలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారానికి వచ్చిన ముఖ్యఅతిథులు నిసార్‌అహ్మద్, డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కురబసంఘం జబ్బలశ్రీనివాసులు తదితరులకు కురవంక సర్పంచ్ చిప్పిలి చలపతి ప్రత్యేకంగా తయారుచేయించిన భారీ చీనీగజమాలను క్రేన్ సహాయంతో వేయించి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన నాయకులు ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. రాష్ట్రం, రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలన్నదే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తపన అని, ఆ దిశగా ఆయన తన ఐదేళ్ల అధికారంలో సుపరిపాలన అందించారన్నారు. సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామస్వరాజ్యం తీసుకువచ్చారన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు.



కురవంకలో సర్పంచ్ చిప్పిలి చలపతి ఆధ్వర్యంలో భారీ గజమాలతో నాయకులకు స్వాగతం

వీటితోపాటు ప్రతి వర్గంలోని ప్రజలకు లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలుచేశారన్నారు. లంచాలకు తావులేకుండా కుల,మత,రాజకీయపార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99శాతం హామీలు అమలుచేయడంతో పాటు చెప్పనివి మరెన్నో నెరవేర్చారన్నారు. ప్రజలకు మరింత మేలు జరగాలంటే మళ్లీ సీఎం జగనన్ననే ముఖ్యమంత్రి చేయాలన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండుఓట్లు వేసి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గిరిజ, ముబీనా, రేణుక, ఈశ్వరనాయక్, నాయకులు సాయిశేఖర్‌రెడ్డి, బయ్యారెడ్డి, జాన్‌బాబు, రజినికుమార్, రాజు, చలపతి, బుల్లెట్‌షఫీ, వినుతాభాయి, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, చిన్న, నాగిరెడ్డి, సుధాకర్, నవీన్, డేగలనిరంజన్, శ్రీధర, శేఖర్, ఇమ్రాన్, కుమార్, కైఫ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రంలో ద్వారకనాథరెడ్డి ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, పక్కన నిస్సార్‌అహమ్మద్

రామసముద్రం: రామసముద్రం మండల కేంద్రంలో ఆదివారం ఉదయం తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ స్థితిగతుల గురించి మండల నాయకులతో చర్చించారు. అనంతరం మండల కేంద్రంలో రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి , ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్‌కు మద్దతుగా ద్వారకనాథరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి , సంక్షేమం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. బడుగు, బలహీన వర్గాలు బాగుండి, సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతో ఉందన్నారు. జగనన్న మేనిఫెస్టో ఎంతో ఆకర్షిణీయంగా , పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిస్సార్ అహమ్మద్ ఎంతో మంచి వ్యక్తి అని, అతనిని ఆదరిస్తే ప్రజలకు మంచి చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం ప్యాకెట్ల పట్టివేత

పెద్దతిప్పసముద్రం: మండలంలోని సంపతికోట క్రాస్ వద్ద ఎస్ఐ రవీంద్రబాబు సిబ్బందితో కలసి నాకాబందీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంపతికోటకు చెందిన వెంకట్రమణ (50) అనే వ్యక్తి కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా 96 మద్యం ప్యాకెట్లను తరలిస్తూ పట్టుబడినట్లు ఎస్ఐ ఆదివారం పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేశామన్నారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి



మొక్క నాటుతున్న ఈఆర్వో రాఘవేంద్ర

తంబళ్లపల్లె: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈఆర్వో రాఘవేంద్ర కోరారు. ఆదివారం ఓటర్ల అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. గత ఎన్నికలలో 75 శాతం ఓటింగ్ జరిగింది, ఈ దఫా ఓటింగ్ శాతం పెంచేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ఓ బ్రహ్మయ్య, తహసీల్దార్లు శ్రీదేవి, ఈశ్వరమ్మ, శ్రీనివాసులు, శ్రీధర్, నోడల్ ఆఫీసర్ రమేష్‌బాబులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యం



పార్టీలో చేరిన వారితో కవితమ్మ

తంబళ్లపల్లె: మహిళలు ఆర్థిక అభివృద్ధితో సాధికారత సాధించాలంటే సీఎంగా జగనన్నకే సాధ్యమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి కవితమ్మ అన్నారు. ఆదివారం పరషతోపు గ్రామ పంచాయతీలో సర్పంచు పార్వతమ్మ, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, పల్లెల్లో జరిగిన అభివృద్ధి అంశాలను ఓటర్లకు వివరిస్తూ పార్లమెంట్ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా ద్వారకనాథరెడ్డిల ఫ్యాను గుర్తుపై ఓట్లువేసి గెలపించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు చినరెడ్డి, మండల కన్వీనర్ చౌడేశ్వర్, సింగిల్‌విండో చైర్మన్ భార్గవ్‌రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, నాయకులు జ్యోతి, రామూర్తి, బాలక్రిష్ణారెడ్డి,కరీమ్, చినరెడ్డి, అమరనాథరెడ్డి, జమాల్‌బాషా, నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

కురబలకోట: మండలంలోని ముదివేడుకు చెందిన సీనియర్ టీడీపీ నాయకులు మామిడికుంట్ల జోహార్ ఖాన్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఎం.ఫిరోజ్‌ఖాన్, ఎం. అంజాద్‌ఖాన్ ఆధ్వర్యంలో వీరు పార్టీలో చేరినట్లు ఆదివారం వారు తెలిపారు.

అ'పూర్వ' కలయిక

పెద్దతిప్పసముద్రం: స్థానిక తెలుగు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 2003 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం చదువుకున్న పాఠశాలనే వేదికగా చేసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 20 ఏళ్ల అనంతరం ఒకే చోట అందరూ కొలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.




విద్యా బుద్ధులు నేర్పిన గురువులతో పూర్వ విద్యార్థులు

వైఎస్సార్ సీపీని ఆదరించండి

రామసముద్రం: పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటు అభివృద్ధి చేస్తున్న వైఎస్సార్‌సీపీ పార్టీని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ తెలిపారు. ఆదివారం రామసముద్రం టౌన్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటా ఎన్నికల మేనిఫెస్టో ,కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోను వివరించారు. గత 14 ఏళ్లుగా చంద్రబాబు తప్పుడు మేనిఫేస్టో విడుదల చేసి ఓట్లు వేయించుకుని తిరిగి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ప్రతి ఒక్కరు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమ అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిధున్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, జెడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, మండల కన్వీనర్ నందకిషోర్ రెడ్డి, భాస్కర్‌గౌడు, పాలబత్తుల సుబ్రమణ్యం, మహబూబ్‌బాషా, దొడ్డిపల్లి ఆనంద, గబ్బురి బాబు, భాస్కర్, శ్రీనివాసులు, బాబా, జబి, సిహెచ్ ప్రకాష్, సుబ్బారెడ్డి, బిసి సెల్ బాలాజి, శివ, కృష్ణప్ప, మెకానిక్ వెంకటేష్, వైస్ సర్పంచ్ తపాల్ మస్తాన్, సదుం రవీంద్ర , చెంబకూరు సచివాలయం కన్వీనర్ శ్రీనివాసులు, హైదర్, మస్తాన్, కోలా హరినాథ్, నాయకులు పాల్గొన్నారు.

చేయగలిగిన హామీలతోనే మేనిఫెస్టో

- వైఎస్ జగన్ హామీలకు విశ్వసనీయత
- ఎగ్గొట్టేందుకే చంద్రబాబు అడ్డగోలు హామీలు
- మోసపూరిత హామీలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు



వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి

మదనపల్లె : ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో, చేయగలిగిన హామీలను పేర్కొంటూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో రూపొందించారని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి తెలిపారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో విడుదలైన సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి నిసార్‌అహ్మద్‌తో పాటుగా ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ జింకాచలపతి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో కోసం వేయి కళ్లతో ప్రజలంతా ఎంతో ఆతృతగా, ఆసక్తిగా ఎదురుచూశారన్నారు. ప్రజల నమ్మకాన్ని, ఆశలను నిలబెట్టేలా, రాష్ట్రంలో మరింత మెరుగైన సంక్షేమం, అభివృద్ధి అందించేలా జగనన్న మేనిఫెస్టోను ప్రకటించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ప్రజలకు అరచేతిలో వైకుంతం చూపించేలా కాకుండా, ప్రజలకు ఏం చేస్తామో అదే చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో అలవిగాని హామీలను గుప్పించి, తీరా అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చకుండా తప్పించుకు తిరిగే నైజం చంద్రబాబుది అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వ్యక్తి కాదు శక్తి. చెప్పాడంటే..చేస్తాడంతే అనే నమ్మకం, విశ్వసనీయత ప్రజల్లో ఉంది కాబట్టే మళ్లీ మరోసారి పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలుచేస్తుంటే..ఈ పథకాలతో రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తారా ? అని ప్రశ్నించిన చంద్రబాబు ఇప్పుడు అంతకంటే ఎక్కువ పథకాలు తెస్తానని ఎలా చెప్తున్నారని ప్రశ్నించారు. మేనిఫెస్టో అంటే విశ్వసనీయత. మీ కుటుంబంలో మంచి జరిగితేనే తనకు ఓటువేయమని జగన్ అడగటం వెనుక ఎంతటి ఆత్మవిశ్వాసం ఉందో ప్రజలందరికీ తెలుసన్నారు. కార్యక్రమంలో సర్పంచులు ఆనందపార్థసారధి, బోర్‌వెల్‌మహేష్, నాయకులు డాక్టర్.ఏ.వి. సుబ్బారెడ్డి, నాగరాజరెడ్డి, కత్తిరాజు, తట్టినాగరాజరెడ్డి, కోటూరిఈశ్వర్, పాల్‌బాలాజీ, ఆర్టీఏ నూర్, రోలింగ్‌మల్లిక తదితరులు పాల్గొన్నారు.